USHA

# పిన్ టకింగ్ ఫుట్
















గార్మెంట్ కి మెత్తని సున్నితమైన గేదర్స్ ఇచ్చే ఈ పన్ టక్స్ ఎలా సమానంగా వస్తున్నాయో చూసి మీరెప్పుడినా ఆశ్చర్యపోయారా? ఈ వీడియోలో అలా ఎలా చేస్తారో, ఎంత సులభమో చూపిస్తాం.

మీరింకా ఊహించలేకపోతే, ఈపాఠంలో మేము మీకు ఉషా జానోమ్ పిన్ టకింగ్ ఫుట్ ని ఎలా ఉపయోగించాలో నేర్పిస్తాం. ఈ పాదం మీరు సమాంతర పిన్ టక్స్ లైన్స్ కుట్టగలిగేలా, ఒకదానికొకదాని మధ్య చక్కగా దూరం వచ్చేలా కుట్టేందుకు మీకు దోహదపడుతుంది. ఈ పాదం సహాయంతో మీరు సాధారణ పిన్ టక్స్ అలాగే కార్డెడ్ పిన్ టక్స్ ని కుట్టవచ్చు.

ఈ పాఠం కోసం మీకు ఉషా జానోమ్ పిన్ టకింగ్ ఫుట్ ఒక ట్విన్ సూది, కాటన్ తాడు, No.250, 8 బై 8 గుడ్డముక్క, నచ్చిన రంగుల దారాలు, ఫ్యాబ్రిక్ మేకర్, కొలత టేప్, కత్తెర అవసరం.

గుడ్డముక్క మీద మూడు అంగుళాల దూరంగా రెండు సమాంతర గీతలు గీసుకోండి.  గీత పొడవుని తాడుతో కొలవాలి, ఒకవైపు కొంచెం మిగిలించి మిగిలిన తాడుని కట్ చేసేయాలి.

ఇదే పిన్ టకింగ్ ఫుట్ – ఈ పాదం కింద చాలా గ్రూవ్స్ ఉన్నాయి, చూడండి. అవి మీరు రెండు వరుసల పిన్ టక్స్ ట్టేలా, అదే సమయంలో వాటిమధ్య సమానదూరం ఉండేలా చేసేందుకు తోడ్పడతాయి.





మొదలుపెట్టేందుకు ట్విన్ నీడిల్ ని తీసుకోండి – ఇది రెండు ప్రాంగ్డ్ నీడిల్ లా ఉంటుంది, ఒక తల, రెండు పదునైన ఎక్స్-టెన్షన్స్ తో ఉన్న తలలా ఉంటుంది. ఇక్కడ చదునుగా ఉన్న తల మీరు దీన్ని ఎటాచ్ చేస్తున్నప్పుడు మీకు ఎదురువైపు ఉండదు, ఈ గుండ్రని సైడ్ మాత్రం మీవైపు ఉంటుంది. దీన్ని జాగ్రత్తగా చూడండి.



నీడిల్ క్లాంప్ స్క్రూని వదులు చేయండి, సూదిని కిందకి దించండి, రౌండ్ సైడ్ మీవైపు ఉండేలా ఉన్న ట్విన్ నీడిల్ ని ఇలా లోపలికి పోనివ్వండి. స్క్రూని గట్టిగా బిగించండి.

నార్మల్ ప్రెస్సర్ ఫూట్ ని తీసి పిన్ టకింగ్ ఫూట్ ని పెట్టండి.






ఇప్పుడు ట్విన్ నీడిల్ కి దారం ఎక్కించాలి. మనం రెండు రంగుల దారాలు తీసుకుందాం, రెండు కండెల పిన్స్ ని తీసి ఒక్కోదారంగా పెట్టుకోండి. తరువాత రెండు దారాలను కలిపి గైడ్స్ ద్వారా మెషిన్ కి ఎక్కించాలి. సూది రంధ్రం దగ్గరకు వచ్చినప్పుడు, రెండు దారాలు విడదీసి ఒకదాన్ని ఎడమవైపు హూక్ గుండా తీసుకురావాలి, ఇక్కడ నేను చేస్తున్నట్టుగా – మరొకదాన్ని కుడివైపు నుండి తీసుకురావాలి. దారి మొనని కట్ చేయండి, రెండిటినీ ట్విన్ నీడిల్ లోకి ఎక్కించటానికి చెరో ట్విన్ నీడిల్ ఐ లోనికి జొప్పించాలి.




మీ మెషిన్ ఇప్పుడు పిన్ టక్స్ కుట్టేందుకు దాదాపు సిద్ధమైంది. తరువాత ఫూట్ లో ఉన్న ఖాళీని ఫ్యాబ్రిక్ మీద ఉన్న లైన్ తో అలైన్ చేయాలి, దాన్ని పాదం కింద పెట్టండి. ఇప్పుడు ప్రెస్సర్ ఫూట్ ని కిందికి దించాలి.




మెషిన్ సెట్టింగ్స్ సరిచేసుకోండి – త్రెడ్ టెన్షన్స్ ని ఇలా గరిష్ఠానికి పెంచుకోండి. మెషిన్ పాటర్న్ సెలక్టర్ లో స్ట్రయిట్ స్టిచ్ ఏ ని సెలక్ట్ చేసుకోండి. స్టిచ్ లెంగ్త్ ని 2 కి మార్చుకోండి.



స్ట్రయిట్ లైన్ వెంటే నెమ్మదిగా కుట్టటం మొదలుపెట్టండి, ఇప్పుడు అందమైన పిన్ టక్స్ వస్తున్నాయి చూడండి.

ఇప్పుడు మరొకదాన్ని కుట్టండి – ఈ రెండవ గ్రూప్ ని చూడండి – తరువాతి లైన్ పిన్ టక్స్ ని ఈ గ్రూప్ తో చేద్దాం. దూరదూరంగా పిన్ టక్స్ కుట్టటానికి మధ్యలో ఉన్న గ్రూప్ ని వదిలేద్దాం. ఎంచుకున్న గ్రూప్ కింద గుడ్డని పెట్టి అలైన్ చేసి నెమ్మదిగా కుట్టటం మొదలుపెట్టాలి.

అలాగే పిన్ టక్స్ ని కుడుతూ ఉండేందుకు, అవి వరుసగా వచ్చేందుకు, మెయిన్ పిన్ టక్స్ గుండా వెళ్లేందుకు పాదం చివరి గ్రూప్ ని ఉపయోగించాలి.

మీరు ఎంచుకున్న దాని ప్రకారం గుడ్డని పెట్టి అలైన్ చేసి నెమ్మదిగా కుట్టటం మొదలుపెట్టాలి. ఇవి సింపుల్ పిన్ టక్స్

బాగా 3డి లాంటి ఎఫెక్ట్ రావటానికి, మనం కార్డెడ్ పిన్ టక్స్ ని కుట్టటం ఎలాగో నేర్చుకుందాం. దీనికి ఒక అదనపు స్టెప్ ఉంది, ఇందులో మీరు తాడుని గుడ్డ కింద పెట్టాలి, గుడ్డమీద మీరు గీసిన ఇంకో లైన్ తో దీన్ని అలైన్ చేయాలి.

పాదం కింద గుడ్డని పెడుతున్నప్పుడు మీరు తాడుని గట్టిగా పట్టుకున్నారా అని చూసుకోవాలి, అది పాదం మధ్యలోకి వచ్చేలా చూసుకోవాలి. గుడ్డ చివరి వరకు నెమ్మదిగా కుట్టటం మొదలుపెట్టాలి. కుట్టటం పూర్తవ్వగానే ఎక్కువగా ఉన్న దారాన్ని, తాడుని కట్ చేయాలి. తాడు ఆటోమేటిక్ గా వెనుక అటాచ్ అవుతుంది.

శెభాష్. వివిధరకాల గ్రూప్ ని ఉపయోగించి, ఒక్కోరకం దూరం ఉండేలా, రెండు రకాల పిన్ టక్స్ ని కుట్టటం గురించి నేర్చుకున్నారు. అలాగే పిన్ టక్స్ ని ఉపయోగించి తాడుని ఎలా ఎటాచ్ చేయాలో తెలుసుకున్నారు.

పిన్ టక్స్ అద్భుతంగా వచ్చాయి. వీటిని మీరు పేరలల్ లేదా కర్వ్డ్ లైన్స్ లో అద్భుతమైన ఆర్టిస్టిక్ ఎఫెక్ట్ కోసం ఉపయోగించవచ్చు. పిన్ టక్స్ ని మీరు అందమైన గార్మెంట్ చేయటానికి ప్లెయిన్ ఫ్యాబ్రిక్ మీద లేదా ఫ్యాబ్రిక్ మీద అందమైన డిజైన్స్ చేయటానికి ఉపయోగించవచ్చు, అది మీ ప్రతి ప్రాజెక్ట్ ని మినీ ఆర్ట్ పీస్ గా చేస్తుంది. కాబట్టి మీరు ఎన్ని విధాలుగా పిన్ టక్స్ కుట్టగలరో మిమ్మల్ని మీరు ఛాలెంజ్ చేసుకుని కుట్టండి. అలాగే ఫలితాన్ని బాగా ఎంజాయ్ చేయండి.